ఎమ్మెల్యేలకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

మల్కాజిగిరి, అక్టోబర్ 16: మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మర్రి మమతరెడ్డిల ఏకైక కూతురు మర్రి శ్రేయారెడ్డి, ఆదిత్యల వివాహం ఈనెల 27న జరుగనుంది. బుధవారం బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ సురభివాణిదేవిలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

ముత్యంరెడ్డి నగర్‌లోని సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, అక్టోబర్ 16: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ముత్యంరెడ్డి నగర్‌లోని సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యతో పాటు ఇతర వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఆంథోని, రాజేష్‌కుమార్, రామకృష్ణ, సాయికిరణ్, ప్రవీణ్‌కుమార్, రమణ చారి, రేఖాదేవి, అను, సునీత తదితరులు పాల్గొన్నారు.

వినాయకనగర్‌లో వ్యర్థాల తొలగింపు

వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ అధికారులు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 16: వినాయకనగర్ డివిజన్ పరిధిలోని చంద్రగిరికాలనీలో బుధవారం పరిశుభ్ర హైదరాబాద్ వారసత్వ వ్యర్థాల తొలగింపు పేరుతో 21 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ మంజులతో కలిసి స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొన్ని రోజుల నుంచి పేరుకుపోయిన వారసత్వ వ్యర్థాలను క్లీయర్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్ఎఫ్ఏ ఊర్మిళ , కాలనీవాసులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల నిరసన

ఘట్‌కేసర్‌లో మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ఘట్‌కేసర్,అక్టోబర్16: పనివేళల్లో మార్పులు చేసి తమను ఇబ్బందులు గురిచేయరాదని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కార్మికులు బుధవారం సీపీఐ నాయకుడు జయచంద్ర ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.కార్మికులు మొత్తం 8 గంటలు పనిచేయాల్సి ఉండగా, ఉదయం నుంచి మధ్యాహ్నం,మధ్యాహ్నం నుంచి సాయంత్రం పనులు చేయిస్తున్నారంటూ కార్మికులు ఆందోళనకు దిగారు. దీంతో తమకు పనిభారం అధికం అవుతుందని కార్మికులు వాపోయారు. ఇతర మున్సిపాలిటీల్లో కార్మికుల పనితీరును పరిశీలించి కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మేనేజర్ మల్లారెడ్డి వివరణ ఇచ్చారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న భవనసి శ్రీనివాస్, నర్సింగ్, అశోక్.

శామీర్‌పేట,అక్టోబర్ 16: దీపావళిని పురస్కరించుకుని తుర్కపల్లి గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు బుధవారం తుర్కపల్లి బీజేపీ నాయకులు భవనసి శ్రీనివాస్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, నర్సింగ్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

అలియాబాద్ విద్యుత్ ఏఈ బదిలీ

విద్యుత్ ఉద్యోగులకు వీడ్కోలు పలుకులుతున్న సిబ్బంది, ఉద్యోగులు

శామీర్‌పేట, అక్టోబర్ 16 అలియాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈగా పని చేస్తున్న అబ్బగౌని శ్రీనివాస్‌గౌడ్ బదిలీల్లో భాగంగా ఏఈ బంజారాహిల్స్‌తో పాటు సబ్ ఇంజినీర్ నర్సింహ బాచుపల్లి, లైన్‌ఇన్‌స్పెక్టర్ రాములు అత్వెల్లికి బదిలీపై వెళ్లారు. దీంతో బుధవారం విద్యుత్ కార్యాలయం సిబ్బంది, ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గౌతమ్, గణేష్, జేఏల్ఎండబ్ల్యూ, చారి, జేఎల్ఎంలు రామ్‌దాసు, గురునాథ్, మహేష్, రవీందర్, భాస్కర్, ప్రవీణ్, వెంకటస్వామి, జానిబాబు, పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

కీసర: పేకాట రాయుళ్లను ఎస్వోటీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఓ అధికార పార్టీ నేత వ్యవసాయక్షేత్రంలో బుధవారం కీసరకు చెందిన కొందరు పేకాట ఆడుతున్నట్లు సమాచారం తెలుసుకున్న మల్కాజిగిరి ఎస్వోటీ పోలీసులు దాడి చేసి 8మందిని పట్టుకొని వారి నుంచి రూ. 49,480నగదు, 6 సెల్‌ఫోన్‌లు, పేక ముక్కలు, 2 కార్లు, 5 బైక్‌లను నగదు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్

కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, అక్టోబరు 16: చదువుతోనే బంగారు భవిష్యత్ సాధ్యపడుతుందని మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీ ఆఫ్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్‌లో బుధవారం ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం అత్యంత ప్రాధాన్యత ఉన్న రంగం అన్నారు. అన్నదాత సుభిక్షంగా ఉంటేనే దేశం వర్ధిల్లుతుందన్నారు. విద్యార్థులు వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు, మెరుగైన వంగడాల ఆవిష్కరణ, ఎరువుల వాడకం తదితర అంశాలపై పట్టు సాధిస్తే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. వ్యవసాయ విద్యను అభ్యసించే విద్యార్థులు ఉపాధి మార్గంగా అభిరుచితో విద్యనభ్యసించాలని సూచించారు. కళాశాలలో చేరిన మొదటి రోజు నుంచే నూతన ఆవిష్కరణ దిశగా సాగేందుకు అవసరమైన పునాది నిర్మించుకోవాలని సూచించారు. భవిష్యత్ వ్యవసాయ శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదిగి, సమాజ హితం కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకార్ డైరెక్టర్ షేక్ఎన్ మీరాన్, వైస్ ఛాన్సలర్ వీఎస్‌కే రెడ్డి, వ్యవసాయ శాఖ డీన్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెత్త రహిత డివిజన్‌గా తీర్చిదిద్దుతా

చిలుకానగర్‌లో చెత్తపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత

రామంతాపూర్,అక్టోబర్ 16 : చిలుకానగర్‌ను చెత్తరహిత డివిజన్‌గా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ అన్నారు. బుధవారం చిలుకానగర్ డివిజన్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా నిర్వహించారు.శానిటేషన్ పనితీరుపై తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ జీవీపీ పాయింట్ల వద్ద కెమెరాల ఏర్పాటుకు కాలనీ సంక్షేమ సంఘాలు ముందుకు వస్తున్నాయని, వారితో సమన్వయం ఏర్పాటు చేసుకొని జీవీపీపా యింట్ల వద్ద చెత్త లేకుండా చూడాలన్నారు. స్వీపింగ్ వ్యవస్థలో లోపం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది కొరత ఉందని కార్పొరేటర్‌కు చెప్పడంతో కమిషనర్‌తో మాట్లాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ జగన్, ఎస్ఎఫ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఔషధ మొక్కలపై శిక్షణ

బోడుప్పల్, అక్టోబర్16: ఔషధ మొక్కలు, సుగంధవాణిజ్య పంటల సాగుపై రైతులకు శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్రీయ ఔషధ మొక్కల పరిశోధన సంస్థ బోడుప్పల్ చీఫ్ సైంటిస్ట్ జి.డి రవికిరణ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్రీయ ఔషధ మొక్క ల పరిశోధన సంస్థ బోడుప్పల్ కార్యాలయ ఆవరణలో శిక్షణ ఏర్పాటు చేసినట్లు ఆయ న వెల్లడించారు. నవంబర్ 12నుంచి14 వరకు నిమ్మగడ్డి, కాశగడ్డి, అశ్వగంధ, సు గంధ వాణిజ్య పంటల సాగు, ప్రాసెసింగ్, నాణ్యత, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆంగ్లంలో తర్ఫీదు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. శిక్షణలో పాల్గొనే ఔత్సాహికులు నవంబర్ 8లోగా రూ.3500 చెల్లించి https /www/cimap.res.in/pages/training.aspx దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. శిక్షణ పొందేవారు రాత్రి వసతులు ఎవరికి వారే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వివరాలకోసం 94910 43252 /9493408227సంప్రదించాలన్నారు.

మెకానిక్ అదృశ్యం

మహేశ్ (ఫైల్)

నేరేడ్‌మెట్, అక్టోబర్ 16: మెకానిక్ అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నేరేడ్‌మెట్ సీఐ సందీప్‌కుమార్ కథనం ప్రకారం.. వినాయకనగర్ నల్లపోచమ్మ ఆ లయం సమీపంలో ఉండే మహేశ్ (42) మెకానిక్ పనిచేస్తూ నివాసం ఉంటున్నాడు. ఈనెల 14న భర్త మహేశ్ మద్యం తాగి ఇంటికి వచ్చినందుకు భార్య మందలించింది. దీంతో మనస్తాపానికి గురై ఈనెల 15 ఉద యం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లాడు. భార్య కుటుంబ సభ్యులు అతనికోసం వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తామని తెలిపారు.

అక్రమ నిర్మాణాలకు ఇంటి నంబర్లు ఇచ్చేదే లేదు

జవహర్‌నగర్, అక్టోబర్ 16: ఫెన్సింగ్ వేస్తాం... సర్కారు భూములను కాపాడుతామని, అక్రమ నిర్మాణాలు చేసినా ఇంటి నంబర్లు ఇచ్చేదే లేదని, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కాప్రా తహసీల్దార్ సుచరిత హెచ్చరించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ భూ ముల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాల ను తహసీల్దార్ ఆధ్వర్యంలో సర్వే నంబర్లు 417,420లో బుధవారం రెవెన్యూ సిబ్బం ది కూల్చివేశారు. అక్రమ కట్టడాలు చేస్తే సహించేది లేదని, విద్యుత్, నీటి కనెక్షన్ ఇవ్వొద్దని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పల్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆహార దినోత్సవం

ఉప్పల్ డిగ్రీ కళాశాలలో సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్

రామంతాపూర్,అక్టోబర్ 16: ఉప్పల్ డిగ్రీ కళాశాలలోబుధవారం ప్రపంచ ఆహా ర దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థఅయిన ఫుడ్అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ 1945 లో ఆవిర్భావం సందర్భంగా మొదటిసారి జరుపుకుంటుందన్నారు.జంతు శాస్త్ర శాఖాధిపతి డాక్టర్ రవిప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు మంచి ఆహారాన్ని ఎలా తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాకర్లు ఆర్.చంద్రశేఖర్,తిరుపతయ్య,రాజశ్రీ,కె.గీత,వి.శ్రీనివాసరావు, యమున,శ్రీదేవీ తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో చోరీ

ఘట్‌కేసర్,అక్టోబర్16: తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన ఘట్ కేసర్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం .. ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ నగర్‌లో అద్దె కు ఉంటున్న లకావత్ సంపత్ తన కుటుంబంతో కలిసి ఈనెల 12న తన సొంత గ్రామమైన జనగాం జిల్లా రఘునాథ్‌పల్లికి వెళ్లాడు. తిరిగి 16నఇంటి వచ్చేసరికి ఇంటి తలుపులు చెరిచి ఉండి,బట్టలు, అల్మారా తెరిచి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించి ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం పకడ్బందీ అమలుకు కమిటీల ఏర్పాటు

సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి జంగయ్య యాదవ్

మేడ్చల్, అక్టోబరు 16: ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర జంగయ్య యాదవ్ తెలిపారు. మేడ్చల్ మండల సమావేశం మేడ్చల్‌లోని నవభారత్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగింది. నియోజకవర్గ ఇన్‌చార్జి జంగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి సమాన ప్రాధాన్యతనిస్తూ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.

పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో వింత పరిస్థితి

కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు, పార్టీ ప్రతినిధులు

- కార్యాలయంలో విలువైన వస్తువులు మాయం
- ట్రాక్టర్ ట్రాలీ, ఫాగింగ్ యంత్రాలు విక్రయం
- బాధ్యులు ఎవరో తెలిసినా చర్యలు తీసుకోని అధికారులు
- బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు బీఆర్ఎస్ కార్పొరేటర్ల వినతి

సిబ్బంది విక్రయించిన ట్రాక్టర్ ట్రాలీ

పీర్జాదిగూడ,అక్టోబర్ 16: పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో వింత పరిస్థితి నెలకొంది. విలువైన వస్తువులు మాయమవుతున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది చేతివాటంతో ఏకంగా మున్సిపాలిటీ ట్రాక్టర్ ఇంజన్లు కనపడకుండా పోవడంతో పాటు ట్రాలీలు సైతం మాయమై వేరే జిల్లాలు దాటి విక్రయించుకుంటున్నారనే ఆరోపనలు వినిపిస్తున్నాయి.పారిశుధ్య విభాగంలో దోమల పాగింగ్ యంత్రాలతో పాటు సిబ్బందికి అందించే చిన్నచిన్న వస్తువుల లెక్కల్లో కూడా తేడా ఉందని సమాచారం. ఇలాంటివి జరుగుతన్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అడ్మినిస్ట్రేషన్‌పై అవగాహన లేక ఎక్కడి సమస్యలు అక్కడే వదిలేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నారని ఇప్పటికైనా అధికారులు విధుల నిర్వహణలో దృష్టిసారించాలని పలువురు విశ్వసిస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ బిల్లుల చెలింపులో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన సంగతి విధితమే. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

కమిషనర్‌కు బీఆర్ఎస్ కార్పొరేటర్ల వినతి

కార్పొరేషన్‌లో జరుగుతున్న అవనీతిని అరికట్టాలని,ట్రాక్టర్‌ట్రాలీ,పాగింగ్ యంత్రాలు,చిన్నచిన్న వస్తువులు మాయమవుతుండడంతో బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ప్రతినిధులు రఘువర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు మహేశ్, మధుసూధన్‌రెడ్డి కమిషనర్ త్రిలేశ్వర్‌రావుకు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు.

ఆర్ట్ గ్యాలరీలో ఆకట్టుకున్న చిత్ర ప్రదర్శన

మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బుధవారం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ స్కల్ప్చర్ అండ్ పెయింటింగ్ విభాగం విద్యార్థులు ఏర్పాటు చేసిన 'ఏ న్యూ బిగినింగ్' పెయింటింగ్స్, స్కల్ప్చర్, ప్రింట్, ఇన్‌స్టాలేషన్స్ ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకున్నది. ప్రదర్శనలో వర్సిటీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు(16 మంది) వేసిన చిత్రాలుఆకట్టుకున్నాయి.

– కొండాపూర్, అక్టోబర్ 16

కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ..నగరం ఆరోగ్యం

అల్లాపూర్, అక్టోబర్16 : పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగి నగర వాసులంతా ఆరోగ్యంగా ఉంటారని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధి పర్వత్‌నగర్ ఫంక్షన్ హాల్‌లో పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా చివరి రోజు జోనల్ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈఎస్ఐ, ఎన్ఐఎన్, సీఎన్ఆర్ వారు కార్మికుల కోసం నిర్వహించిన వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అందుకు అనుగుణంగా మందులు కూడా పంపిణీ చేశారన్నారు. అలాగే ప్రతిరోజు మంచి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవన శైలీ సాగించవచ్చన్నారు. ఇప్పటి వరకు జరిగిన అవగాహన కార్యక్రమంలో 2400 మంది కార్మికులు పాల్గొన్నారని, అందులో 1030 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్

ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 16 : సాంకేతిక విద్యా సంస్థలు ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించేలా పని చేయాలని, గ్లోబెల్ మార్కెట్‌లో భారత దేశాన్ని పోటీదారుగా నిలిపేందుకు కృషి చేయాలని జేఎన్‌టీయూ(అనంతపురం) వర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ కె.లాల్‌కిశోర్ అన్నారు. జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ సెమినార్ హాల్‌లో బుధవారం నిర్వహించిన వికసిత్ భారత్ 2047– సాంకేతిక విద్యాసంస్థల పాత్రపై ఒకరోజు జాతీయ సెమినార్‌కు ముఖ్య అతిథులుగా వర్సిటీ రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్‌రావు, ఉస్మానియా వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ శివరాజ్‌సింగ్, ప్రొఫెసర్ శివరాజ్, పూర్ణచందర్‌లతో కలిసి కె.లాల్‌కిశోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్య సాధన కోసం కేవలం విద్యనే కాకుండా మార్గదర్శకత్వాన్ని అందించాలన్నారు.

నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు స్పెషల్ డ్రైవ్

సమావేశంలో అధికారులు, మున్సిపల్ సిబ్బంది

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16: నిర్మాణ వ్యర్థాలను సరైన విధానంలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఇందుకోసం కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. బుధవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాయలంలో అదనపు కమిషనర్ సీఎన్ రఘు నేతృత్వంలో సిబ్బందితో సమావేశం జరిపారు. ఈనెల 23నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు కార్యాచరణ ఉంటుందన్నారు. ఆయా వార్డుల పరిధిలోని మట్టికుప్పలు, నిర్మాణ వ్యర్థాలు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. జాయింట్ కమిషనర్ వేణుగోపాల్, డిప్యూటీ కమిషనర్లు మల్లారెడ్డి, నర్సింహ, ఏఎంహెచ్ఓ కవిత, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

వందశాతం స్వచ్ఛతను సాధించడమే లక్ష్యం

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 16: కాలనీలు, బస్తీల్లో వందశాతం స్వచ్ఛతను సాధించడమే లక్ష్యంగా శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు జంట సర్కిళ్ల డీసీలు రమేశ్, కృష్ణయ్య తెలిపారు. బుధవారం కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్లలో చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లను డీసీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్కిళ్లలో శానిటేషన్ డ్రైవ్‌ను చేపట్టినట్టు తెలిపారు. నేటి నుంచి ఈ నెల 22వ తేదీ వరకు శానిటేషన్ డ్రైవ్ కొనసాగుతుందని, మొదటిరోజు కాలనీలు, బస్తీల్లో చెట్ల కొమ్మలు, పనికిరాని వస్తువులను తొలగించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి కాలనీ, బస్తీలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి.. ఆయా కాలనీల్లో నిర్మాణ వ్యర్థాలు, చెత్తచెదారం, చెట్ల కొమ్మలు, ఇతర పనికిరాని వ్యర్థాలను తొలగించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే వందశాతం స్వచ్ఛత సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో కార్తిక్, ఎస్‌డబ్ల్యూఎం డీఈ శ్రీనివాస్‌రావు, ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు ఉన్నారు.

అల్లాపూర్‌లో చెట్లకొమ్మలు, వ్యర్థాలను తొలగిస్తున్న కార్మికులు

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూల్‌లో మరింత విపులముగా పేర్కొన్న మరియు శ్రీమతి ఎన్.భారతి దేవీ, భర్త: ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డికి చెందిన, తెలంగాణ, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, పూడూరు గ్రామంలోని a) సర్వే నెం. 623లో ఎక. 11–15 గుంటలు మరియు b) సర్వే నెం. 626/పార్ట్‌లో ఎక. 0–36 గుంటలు, మొత్తం ఎక. 12–11 గుంటలు విస్తీర్ణపు భూమి ("ఆస్తి") యావత్తుకు సంబంధించి టైటిల్‌ను మేము పరిశీలిస్తున్నాము.

ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు సదరు ఆస్తి లేదా అందలి ఏదేని పోర్షన్‌లో ఏదేని హక్కు, టైటిల్, క్లైయిమ్ లేదా ప్రయోజనం కలిగి ఉన్నచో ఈ ప్రకటన తేదీనుండి పద్నాలుగు (14) రోజులలోగా మద్దతునిచ్చే డాక్యుమెంట్లతోసహా దిగువ సంతకందారుకు వారి క్లెయిమ్‌లు/అభ్యంతరం(లు)ను దాఖలు చేయాల్సిందిగా సూచించబడుచున్నారు, సదరు వ్యవధిలోగా ఎలాంటి క్లెయిమ్/అభ్యంతరం అందనిచో ఎలాంటి క్లెయిమ్ లేదని మరియు/లేదా వదులుకున్నట్లుగా భావించి సదరు క్లెయిమ్‌కు ఎలాంటి రిఫరెన్స్ లేకుండా సదరు ఆస్తి యొక్క సదరు లావాదేవీ పూర్తి చేయబడును.

ఆస్తి షెడ్యూల్

తెలంగాణ, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, పూడూరు గ్రామంలోని a) సర్వే నెం. 623లో ఎక. 11–15 గుంటలు మరియు b) సర్వే నెం. 626/పార్ట్‌లో ఎక. 0–36 గుంటలు, మొత్తం ఎక. 12–11 గుంటల విస్తీర్ణపు భూమి, **సరిహద్దులు:** ఉత్తరం: అవుసుల బ్రహ్మంకు చెందిన సర్వే నెం. 622లో భూమి, దక్షిణం: కుమారి రాములు మరియు మరొకరికి చెందిన సర్వే నెం. 626లో భూమి, తూర్పు: రోడ్, పడమర: సర్వే నెం. 624 మరియు 625లో భూమి.

సం/- ప్రవీణ్ కుమార్ తొడుపునూరి, పార్ట్‌నర్
ఇండస్‌లా, హైదరాబాద్, #306, అశోక క్యాపిటల్ రోడ్ నెం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్–500 034.